# జ్వాల దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

శనివారం 27 12 2025

సంపుటి 1 సంచిక 36

పేజీలు : 04

RNI : TGTEL/25/A4195



## విలేకరులు కావలెను

నిత్య నూతన ఒరవడితో వార్తా కథనాలను ఎప్పటికప్పుడు ప్రచురిస్తున్న జ్వాల దశ పత్రికలో భాగమయ్యేందుకు రంగారెడ్డి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు ఆసక్తిగల అభ్యర్థులను ఆహ్వానిస్తున్నాము.

జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్ ఆర్.సీ.ఇన్చార్జులు

మండల రిపోర్టర్స్ క్రైమ్ రిపోర్టర్లు

7337546647

(మీ వివరాలను వాట్సప్‌లో పంపగలరు)




### వరుస కష్టాలతో గులాబీలు

అధికారం కోల్పోయినప్పటి నుంచి వరుసపెట్టి ట్రబుల్స్ ఫేస్ చేస్తోంది బీఆర్ఎస్. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, చేసిన పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణల జరుపుతుండటం గులాబీ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. 2




### ప్రమాదాలు..తొక్కిసలాటలు..

కన్నీళ్లు.. ఆర్తనాదాలు.. అంతులేని శోకాలు.. 2025లో భారత్ వరుస విషాదాలతో సతమతమైంది. పవిత్రమైన పుణ్యక్షేత్రాల నుండి ఆనందాన్ని నింపాల్సిన క్రీడా మైదానాల వరకు ఎక్కడ చూసినా విషాద వాయిలే కనిపించాయి. 3



### ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి పోచమ్మవాడకు చెందిన రహీం - రజియా దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం.. 4



### యాదగిరిశుని దర్శనానికి

# పెరిగిన భక్తుల రద్దీ

- ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం
- స్వామివారి ఒక్కరోజు ఆదాయం 35 లక్షలు..

**దశ:యాదగిరిగుట్ట:**

తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. గత రెండు రోజులుగా వరుస సెలవు రోజులు కావడంతో హైదరాబాద్ పట్టణ పరిసర ప్రాంతాలతో పాటు తెలంగాణ, ఇతర రాష్ట్రాల నుంచి సైతం భక్తులు పెద్ద సంఖ్యలో యాదగిరిగుట్టకు తరలివచ్చారు. దీంతో నరసింహ స్వామి ధర్మ దర్శనానికి దాదాపు మూడు గంటలకు పైగా, విఐపి బ్రేక్ దర్శనానికి ఒక గంటకు పైగా సమయం పట్టింది. కొండ కింద రింగు రోడ్డు నుంచి మూడవ ఘాట్ రోడ్డు మార్గం అంత కొండపైన ఆలయ పరిసరాలు మండపం కాంప్లెక్స్ క్యూ లైన్లు వంటి ప్రాంతాల్లో భక్తులు వారి వాహనాలతో నిండిపోయింది. వీఐపీ బ్రేక్ దర్శనానికి గంటకు పైగా సమయం పట్టింది. భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. అనంతరం ప్రసాదాలను స్వీకరించారు. ఈ రెండు రోజులపాటు భక్తుల మిగతా 4వ పేజీలో




### అవినీతిలో అగ్రస్థానం

# రెవెన్యూ ఇరిగేషన్‌లదే..

**ఈ ఏడాదిలో రాష్ట్రవ్యాప్తంగా నమోదైన కేసులు 220 కంటే ఎక్కువ.**

**190 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగుల అరెస్ట్.**

**ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో దాదాపు రూ. 58 కోట్ల విలువైన డాక్యుమెంట్లను సీజ్.**

**బహిరంగ మార్కెట్ విలువ రూ.500 కోట్లకు పైనే ..**

> "అవినీతి తిమింగలాల వేటలో ఏసీబీ అధికారులు ఈ ఏడాది దూకుడు పెంచారు. 2025లో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 220 కంటే ఎక్కువ కేసులు నమోదు కాగా.. సుమారు 190 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులను అధికారులు అరెస్ట్ చేశారు. ముఖ్యంగా ఇరిగేషన్, రెవెన్యూ శాఖల్లోనే లంచం కేసులు ఎక్కువగా వెలుగుచూశాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో దాదాపు రూ. 58 కోట్ల విలువైన డాక్యుమెంట్లను సీజ్ చేశారు..

**దశ, హైదరాబాద్:**

తెలంగాణలో అవినీతికి వ్యతిరేకంగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) తన పోరాటాన్ని ఉధృతం చేసింది. ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యులను ఇబ్బంది పెడుతూ లంచాలకు అలవాటు పడిన అధికారుల భరతం పట్టడంలో అధికారులు ఈ ఏడాది సరికొత్త రికార్డులను సృష్టించారు. 2025 సంవత్సరం ప్రారంభం నుండి ఇప్పటివరకు తెలంగాణ వ్యాప్తంగా ఏసీబీ అధికారులు 220 కంటే ఎక్కువ కేసులు నమోదు చేశారు. ఇది గత ఏడాదితో పోలిస్తే భారీ పెరుగుదల.ఈ కేసులలో భాగంగా దాదాపు 150 మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులను మిగతా 4 లో

వీటి బహిరంగ మార్కెట్ విలువ రూ. 500 కోట్లకు పైనే ఉంటుందని అంచనా. లంచం అడిగే అధికారుల సమాచారాన్ని 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు తెలియజేయాలని అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

### బుద్ధ వనములో ప్రముఖుల సందడి



**దశ, నల్లగొండ:**

నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని శుక్రవారంనాడుపలువురుప్రముఖులు సందర్శించి సందడి చేశారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి దండపాణి సతీసమేతంగా నాగార్జునసాగర్ ని సందర్శించారు. విజయ విహార్ టూరిజం వసతి గృహానికి చేరుకున్న న్యాయమూర్తి దంపతులకు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, సాగర్ ఎస్ ఐ ముత్తయ్య, నిడమనూరు కోర్టు ప్రోటోకాల్ సిబ్బంది మహేందర్ రెడ్డి, కాలిక్ లు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం బుద్ధవనాన్ని సందర్శించారు. శుక్రవారం నాగార్జునసాగర్ ని సందర్శించిన వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రైల్వే కోర్టు న్యాయమూర్తి రమాదేవి, నల్గొండ జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మిగతా 4 లో



### గాలిపటం మాంజా తగిలి గాయాలు.

మేడ్చల్ జిల్లా కీసరలో ఘటన..

దశ, హైదరాబాద్: గాలిపటం మాంజా తగిలి బాలుడు తీవ్రంగా గాయపడిన ఘటన మేడ్చల్ జిల్లా కీసరలో జరిగింది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న జశ్వంత్‌రెడ్డి మెడకు మాంజా చుట్టుకుంది. 4లో ..



### అసెంబ్లీ నూతన సెక్రటరీగా ఆర్ తిరుపతి

అసెంబ్లీ నూతన సెక్రటరీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆర్.తిరుపతి శుక్రవారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని తన ఛాంబర్ లో శాసన మండలి సెక్రటరీ డా.నరసింహ చార్యులు తో మర్యాద పూర్వకంగా కలిసారు. **దశ, హైదరాబాద్**

# భార్యపై పెట్రోలు పోసి నిప్పు..

**అడ్డుకున్న కూతురిని మంటల్లోకి తోసివేత.**

**హైదరాబాద్‌లోని నల్లకుంట పీఎస్ పరిధిలో తీవ్ర కలకలం.. రేపిన దారుణ ఘటన..**



**దశ, హైదరాబాద్:**

అనుమానంతో ఓ భర్త తన భార్యను సజీవ దహనం చేశాడు. అంతటితో ఆకగకుండా ఈ దారుణాన్ని అడ్డుకోవాలని చూసిన కూతుర్ని సైతం మంటల్లోకి నెట్టేశాడు. నల్లకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన దారుణ ఘటన తీవ్ర కలకలం రేపింది.నల్గొండ జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన వెంకటేష్, త్రివేణిలు గతంలో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. అయితే, కొంతకాలంగా 4వ పేజీలో

# ప్రభుత్వ ఉద్యోగులకు.. సంక్షేమ పథకాలు కట్

- 37 వేల మందికి కట్..
- ప్రభుత్వం కీలక నిర్ణయం.




**దశ, హైదరాబాద్:**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అనర్హులను గుర్తించి తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ముఖ్యంగా పేదలకు ఉద్దేశించిన మిగతా 4వ పేజీలో

# ఈ నెలలోనే ఎంట్రన్స్ షెడ్యూల్స్

**2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి షెడ్యూల్.**



**దశ, హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజినీరింగ్, అగ్రికల్చర్ తదితర ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈఏపీసెట్, ఐసెట్, ఈసెట్ వంటి తదితర ప్రవేశ పరీక్షల షెడ్యూల్ త్వరలో విడుదల కానుంది. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి 2, 3 రోజుల్లో సెట్స్ షెడ్యూల్‌ను విడుదల చేయనుంది. ఇప్పటికే 8 ప్రవేశ పరీక్షల షెడ్యూల్‌ను రూపొందించిన ఉన్నత విద్యామండలి ప్రభుత్వ ఆమోదం కోసం పంపింది. ప్రభుత్వ ఆమోదం తెలిపిన వెంటనే పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తుంది. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటికే సెట్స్ షెడ్యూల్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే.మరోవైపు ఉన్నత విద్యామండలి తీరును లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. 4వ పేజీలో

### ఓమ్నీ వ్యాన్‌లో మంటలు.



**దశ, రంగారెడ్డి:**

ఘట్కేసర్ అన్నోజిగూడ వద్ద భారీ అగ్నిప్రమాదం తప్పింది. ఘట్ కేసర్ వైపు నుండి ఉప్పల్ వస్తున్న ఓమ్ని వ్యాన్ లో గ్యాస్ సిలిండర్ పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు అంటుకోవడంతో ఓమ్ని వ్యాన్ లో ఉన్న ప్రయాణికులు మిగతా 4 లో

దశ
నిజం.. నిర్భయంగా..





# ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడికి ఘన సన్మానం

**దశ, రాజన్న సిరిసిల్ల జిల్లా:** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన గుడికాడి నాగరాజ్ యాదవ్ గ్రూప్ 3 లో జూనియర్ అసిస్టెంట్ హైదరాబాద్ ఇంటర్ బోర్డు హయ్యర్ ఎడ్యుకేషన్ లో ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో శుక్రవారం మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో యాదవ నాయకులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు దోమకొండ కృష్ణ కాంత్ యాదవ్,ప్రధాన కార్యదర్శి బొంగు మల్లేషం యాదవ్,నాయకులు పెద్దవేణి వెంకట్ యాదవ్, గోగు లింగం యాదవ్,టి. దేవేందర్ యాదవ్,బినమైని శ్రావణ్ యాదవ్, గొడుగు దేవయ్య యాదవ్,ఎలుక మల్లేశం యాదవ్,గుడి కాడి శ్రీకాంత్ యాదవ్, అన్వేష్ యాదవ్,నవీన్ యాదవ్,మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార పోరాటాలలో శతవసంతాల సిపిఐ స్ఫూర్తి కొనసాగించాలి

❖ *నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆత్మ కమిటీ చైర్మన్*




**దశ, మహబూబాబాద్:** భారత గడ్డపై ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతర రాజీ లేని పోరాటాలలో శతవసంతాలు పూర్తి చేసుకున్న సిపిఐ పోరాట స్ఫూర్తినీ కార్యకర్తలు కొనసాగించాలని పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డిపిలుపునిచ్చారు. సిపిఐ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయం నుండి ప్రదర్శనగా గుడి సెంటర్లోని కార్మిక విగ్రహాల దగ్గరకు చేరుకొని శతాబ్ది ఉత్సవాల కేక్ కట్ చేసి ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భారత గడ్డపై వందేళ్ళ సిపిఐ కార్మిక, రైతు ,మహిళా ,విద్యార్థి యువకుల హక్కుల కోసం నిరంతర పోరాటాలు కొనసాగించి, అసమానతలు, వివక్షతకు వ్యతిరేకంగా , ఆదివాసీల హక్కుల కోసం చైతన్యం నింపి, స్ఫూర్తిదాయకమైన పోరాటాలు నిర్వహించిన ఏకైక పార్టీ సిపిఐ అని, మతతత్వ విధానాలపై రాజీ లేని పోరాటాన్ని కొనసాగిస్తూనే, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం, కార్పొరేట్ అనుకూల శక్తులకు కొమ్ము కాస్తూ భారత సంపద దోచుపెడుతున్న బిజెపి విధానాలను ఎండగడుతూ, కొనసాగుతున్న సిపిఐ కి ప్రజలు అండగా నిలవాలని కోరారు. అరుణ పతాకాన్ని సిపిఐ సీనియర్ నాయకులు బుడమ వెంకన్న ఎగురవేయగా, సిపిఐ టౌన్ కార్యదర్శి తురక రమేష్, మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, దూది కట్ల సారయ్య, కన్నే వెంకన్న, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, దొంతు రాంమ్మూర్తి ,బోల్లు వెంకన్న, సాయి కమార్, నాగేశ్వరరావు, జన్ను, అనిల్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు చలో కలెక్టరేట్ ముట్టడికి తరలిరండి

❖ *ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జర్నలిస్టులకు పిలుపు*



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** జర్నలిస్టులకు సంబంధించిన అక్రిడేషన్ జారీ విషయంలో ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ కార్యాలయాల ముందు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని రాష్ట్ర పిలుపులో భాగంగా శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగే ఆందోళన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రభుత్వం జీఓను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా దశలవారీగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని ప్రకటించారు. కలెక్టరేట్ ముందు జరిగే ఆందోళన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న మన యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, డెస్క్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్ లు, ఫోటో గ్రాఫర్ లు పాల్గొని విజయవంతం చేయాలనీ టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్ హెచ్ 143)జిల్లా అధ్యక్షులు కల్లోజీ శ్రీనివాస్ కోరారు.

# బిసి నాయకులు పిల్లి రామ రాజు యాదవ్ పై అగ్రవర్ణ నాయకులు దాడి చేయడం అమానుషం

❖ *టి ఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్.*



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** నల్గొండ జిల్లా బిజెపి కార్యాలయం లో బిజెపి పార్టీ బిసి నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పై బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సూర్యాపేట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిసి నాయకులు పిల్లి రామరాజు యాదవ్ కు వర్షిత్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పిల్లి రామ రాజు ఎదుగుదలను సహించలేకనే ఆయనపై అగ్రవర్ణ నాయకులు దాడికి పాల్పడినారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిసిలలో చైతన్యం వచ్చిందని, ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో జనరల్ స్థానలలో బిసిలు ఎస్సిలకు చెందిన నాయకులు పోటి చేసి అగ్రవర్ణ నాయకులపై గెలుపొందారని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు అమలు చేయకుండా బిసిలను మోసం చేసిందని అన్నారు. రాబోయే ఎన్నికలలో బిసి, ఎస్సి, ఎస్టిలు, మైనారిటిలు ఏకమై అగ్రవర్ణాల నాయకులను ఓడించాలని ఆయన అన్నారు. బహుజన వర్గాల పై జరుగుతున్న కుట్రలకు వ్యతిరేకంగా బహుజన వర్గాల నాయకులు ఏకం కావాలని, తెలంగాణ రాజ్యాధికార పార్టిలో చేరాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికలలో అగ్రవర్ణాల నాయకులను, పార్టిలను ఓడించే విధంగా టిఆర్ పి ఆధ్వర్యంలో వ్యూహ రచన చేస్తామని అన్నారు.

# వరుస కష్టాలతో గులాబీలు..

❖ *అధికారం కోల్పోయినప్పటి నుంచి ట్రబుల్స్ ఫేస్*

❖ *కాంగ్రెస్ ప్రభుత్వం విచారణలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి*



**దశ, హైదరాబాద్:** అధికారం కోల్పోయినప్పటి నుంచి వరుసపెట్టి ట్రబుల్స్ ఫేస్ చేస్తోంది బీఆర్ఎస్. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలు, చేసిన పనులపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణల జరుపుతుండటం గులాబీ పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించిన రేవంత్ సర్కార్.. ఆ నివేధిక ఆధారంగా సీబీఐ విచారణకు ఆదేశించింది. దీంతో సీబీఐ దర్యాప్తు ఎలాంటి టర్న్ తీసుకుంటుందోనన్న సస్పెన్స్ కంటిన్యూ అవుతోంది.ఇక గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ ఒప్పందాలు, గొర్రెల పంపిణీ స్కీమ్, ఫార్ములా ఈ కార్ రేసింగ్ అంశాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ సర్కార్.. వీటన్నింటిపైనా విచారణ జరిపిస్తోంది. ఇందులో భాగంగా ఈ కార్ రేస్ వ్యవహారంపై కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతిచ్చింది. ఈ కార్ రేస్ కేసులో మరోసారి కేటీఆర్‌ను విచారణకు పిలిచి అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ కేసు ఎటువైపు దారితీస్తుందన్న ఆందోళన బీఆర్ఎస్ వర్గాల్లో నెలకొందిఇక బీఆర్ఎస్ పార్టీలో పలు అంశాలు వివాదాస్పదం అవుతున్నాయి. ముఖ్యంగా కవిత వ్యవహారం కారు పార్టీకి కంట్లో నలుసులా మారిందనే చెప్పొచ్చు. పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటి నుంచి.. వాయిస్ మరింత పెంచారు కవిత. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, నేతలపై అవినీతి ఆరోపణలు, విమర్శలు చేస్తూ..అధికార పార్టీకి అస్త్రాలను అందిస్తుంది. ఇలాంటి ఎన్నో తలనొప్పులు ఉన్న టైమ్‌లో మరోసారి ఫోన్ ట్యాపింగ్ కేసు తెరపైకి రావడం ఆసక్తిరేపుతోందిఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు విచారణను స్పీడప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు అనుమతులిచ్చే రివ్యూ కమిటీలోని ఉన్నతాధికారులు, మాజీ ఇంటెలిజెన్స్ అధికారులను ఇప్పటికే ప్రశ్నించి వారి వాంగ్మూలాన్ని సిట్ అధికారులు నమోదు చేశారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రి హరీశ్ రావుకు నోటీసులు ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. అసెంబ్లీ సమావేశాల తర్వాత సిట్ నోటీసులు జారీ చేసి ఆ తర్వాత విచారణకు పిలిచే ఛాన్స్ ఉందని అంటున్నారు. దీంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఉలిక్కిపడేలా చేస్తోంది. పైకి ఇవన్నీ కామనే అని కీలక నేతలు చెబుతున్నా.. ఎప్పుడు ఏం జరుగుతుందోనని పార్టీ కార్యకర్తలు మాత్రం కంగారు పడుతున్నారన్న టాక్ వినిపిస్తోంది.

# కేంద్ర నూతన చట్టాలు కార్మిక వ్యతిరేకం

❖ *సీఐటీయూ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో నిరసన*




**దశ ఓయూ:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన పాలసీలు ఎంజీఎన్ఆర్ఈజీఏ, నూతన విద్యుత్ చట్టం, నాలుగు లేబర్ కోడ్స్, శాంతి ఒప్పందం వంటి ప్రజా వ్యతిరేక చట్టాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ కాప్రా సర్కిల్ కమిటీ కన్వీనర్ పి. గణేష్ నేతృత్వంలో కమలానగర్ సీఐటీయూ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించి,అనంతరం ఈసీఐఎల్ చౌరస్తాలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పి. గణేష్ మాట్లాడుతూ.. నాలుగు లేబర్ కోడ్స్ పూర్తిగా కార్మిక వ్యతిరేకమని, వీటి వల్ల ఉపాధి అవకాశాలు తగ్గి 12 గంటల పనిగంటలు విధించే ప్రమాదం ఉందన్నారు. అలాగే ఎంజీఎన్ఆర్ఈజీఏ నూతన విధానం వల్ల గ్రామీణ కార్మికులకు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా సీఐటీయూ మాజీ అధ్యక్షుడు కోమటి రవి మాట్లాడుతూ.. నూతన విద్యుత్ చట్టం ద్వారా ఉచిత విద్యుత్తును రద్దు చేసి విద్యుత్తు రంగాన్ని ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. శాంతి ఒప్పందం వల్ల అణు విద్యుత్తు రంగంలో ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీవీ సత్యనారాయణ, ఉన్నికృష్ణ, వెంకట్, మణికంఠ, సంతోష్, షరీఫ్, సఫియా, శ్రీనివాస్, శ్రీనివాసరావు, దుర్గయ్య, శివన్నారాయణ, యాదగిరిరావు, కొండల్ రెడ్డి, రవిశంకర్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే వారు జాగ్రత్తలు పాటించాలి

❖ *వేడుకల పేరుతో ప్రజా జీవనానికి భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు*

❖ *జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్త్ తో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు: నరసింహ, ఎస్పి సూర్యాపేట జిల్లా*



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకునే వారు జాగ్రత్తలు పాటించాలి, ప్రమాదాలకు దూరంగా ఉంటూ పిల్లలు పెద్దలు అందరూ వారి ఇండ్లలో ఉత్సవాలు జరుపుకోవాలి, పోలీసు వారి సూచనలు పాటించాలి అని ఎస్పి నరసింహ తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండ పోలీస్ శాఖ తరుపున భద్రత ఏర్పాట్లు చేయడం జరిగినది అని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి వేడుకలు, నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠమైన బందోబస్త్, నిత్యం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోను డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనీఖీలు నిర్వహించబడుతాయని అన్నారు. అలాగే ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది, వేడుకలు జరుపుకునే వారు కుటుంభం తో కలిసి ఇంట్లోనే ఉత్సవాలు జరుపుకోవడం మంచిది. ప్రమాదకరంగా ఉత్సవాలు జరుపుకోవద్దు.

## పోలీసుల సూచనలు నిబంధనలు

- డిశంబర్ 31 రాత్రి ఆర్గనైజ్డ్ గా ఏర్పాట్ల చేయడానికి పోలీసు అనుమతి లేదు.
- ఉత్సవం జరుపుకునే వారు ఇండ్లలో కుటుంబ సభ్యులతో జరుపుకోవడం మంచి అలవాటు.
- పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలి, మైనర్స్ కు వాహనాలు ఇవ్వవద్దు.
- టపాసులు, డీజే లు నిషేధం.
- మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు వేగంగా నడపవద్దు.
- రహదారులు బ్లాక్ చేసి ఉత్సవాలు చేయవద్దు.
- మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించేవద్దు.
- ఇతరులకు ఇబ్బంది కలిగించవద్దు.
- ఇల్లు, ప్రవేట్ ఆస్తులపై, వీధి దీపాల పై రాళ్లు వేయడం, అద్దాలను పగలగొట్టడం నేరం.
- ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం.
- న్యూ ఇయర్ వేడుకలలో నిషేదిత డ్రగ్స్, గాంజా వంటి మత్తు పదార్థాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
- మద్యం దుకాణాలను నిర్ణీత సమయంలో క్లోజ్ చేయాలి, మైనర్లకు మద్యం అమ్మకూడదు.
- బహిరంగ ప్రదేశాల్లో, ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడుతాం.
- మైనర్లు వాహనాలు వాహనాలు ఇవ్వవద్దు.
- ఈ నూతన సంవత్సర వేడుకుల సందర్బంగా ఎర్పాటు చేసే ఎలాంటి కార్యక్రమాలు అయన సరే నిర్వహకులు తప్పని సరిగా పోలీసు అధికారుల నుండి ముందస్తూ అనుమతులు తీసుకోవాలి.
- న్యూ ఇయర్ అఫర్ ల పేరిట సైబర్ నేరగాళ్లు ఆర్థిక నష్టం కలిగించే అవకాశం ఉన్నది కావున ఆన్లైన్ నందు, అపరిచితులతో వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ అకౌంట్ వివరాలు, పిన్ నబర్స్ లు ఇవ్వవద్దు.

అంక్షలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు. అత్యవసర సమయంలో స్థానిక పోలీసు అధికారులకు, డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసు సేవలు ఉపయోగించుకోవాలని ఎస్పి కొత్తపల్లి నరసింహ వివరించారు.

# నంది షైన్ పేరుతో నకిలీ వాటర్ ట్యాంక్ లు అక్రమ తయారీ

❖ *నకిలీ చేస్తున్న వ్యక్తుల అరెస్ట్.*

❖ *మంగళపల్లి లో నంది కంపెనీ బ్రాండ్ అక్రమ తయారీ.. మాదన్నపేటలో పట్టుకున్న పోలీసులు*







**దశ, ఇబ్రహీంపట్నం :** ప్రముఖ నంది గ్రూప్ కు సంబంధించిన కొన్ని బ్రాండ్లను నకిలీగా తయారు చేసిన వ్యక్తులపై మాదన్న పేట పోలీసులు కేసు నమోదు చేశారు. కంపెనీకి సంబంధించిన యజమానులు వివరాల ప్రకారం నంది కంపెనీ లోగోలతో గతంలో ఇందులో పనిచేసిన సుధాకర్ రెడ్డి, హాసన్ అనే వ్యక్తులు నంది షైన్ అనే బ్రాండ్ తయారుచేసి అనుమతులు లేకుండా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని మంగళపల్లి లో ఉత్పత్తులు తయారు చేస్తున్నారు. విషయాన్ని గమనించిన నంది బ్రాండ్ అసలు యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల ఫిర్యాదు మేరకు మంగళపల్లి లో నందిని బ్రాండ్ల పేరుతో తయారవుతున్న వాటర్ ట్యాంకుల కంపెనీపై పోలీసు దాడులు నిర్వహించినట్లు సమాచారం. అనంతరం అక్రమాలకు పాల్పడుతున్న వారిని అరెస్టు చేసి వెహికల్ ని సీజ్ చేసినట్లు తెలిపారు. అనుమతులు లేకుండా తమ బ్రాండ్ పేరుతో నకిలీ బ్రాండ్లను తయారు చేసి విక్రయిస్తున్న అక్రమార్కుల పట్ల డిస్ట్రిబ్యూటర్లు, వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని, నంది షైన్ తమకు సంబంధించింది కాదని ఇతర వివరాలకు నంది బ్రాండ్ యాజమాన్యను సంప్రదించాలని కోరారు. నకిలీ తయారు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాగా నకిలీ ఉత్పత్తులు తక్కువ ధరలకు వస్తున్నాయని కొనుగోలు చేసి ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తులపై, వ్యాపారుల వివరాలను ఆరా తీస్తున్నట్లు సమాచారం.

# ఇవాళ, రేపు నీరు బంద్

❖ *నీటిసరఫరా నిలిచిపోయే ప్రాంతాలివే..*



**దశ, హైదరాబాద్:** తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని నగరవాసులకు అధికారులు సూచించారు. ప్రధాన పైప్‌లైన్‌లకు చేపట్టిన మరమ్మతు పనుల కారణంగా డిసెంబర్ 27 (శనివారం) ఉదయం 6 గంటల నుండి డిసెంబర్ 28వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్ (HMWSSB) తెలిపింది. సుమారు 36 గంటల పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదు. హైదరాబాద్ నగరానికి నీటిని సరఫరా చేసే కృష్ణా ఫేజ్ 1 సర్జ్ ట్యాంక్ వద్ద ఉన్న 700 మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన ఎంఎస్ పైప్‌లైన్ లీకేజీని అరికట్టేందుకు సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టనున్నారు. కనుక నగరవాసులు జాగ్రత్తగా నీటిని వాడుకోవాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలిని కొన్ని ఏరియాల ప్రజలకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై బోర్డ్ ఒక ప్రకటనలో వెల్లడించింది.

**నీటిసరఫరా నిలిచిపోయే ప్రాంతాలివే..**

పైప్‌లైన్ రిపేర్ పనుల కారణంగా నీటి సరఫరా నిలిచిపోయే ప్రాంతాలు మీర్ ఆలం, కిషన్ బాగ్, బాల్‌శెట్టి ఖేత్, మొఘల్‌పురా, జహానుమా, ఫలక్‌నుమా, బహదూర్‌పురా, మెహబూబ్ మాన్షన్, సంతోష్ నగర్, సైదాబాద్, చంచల్‌గూడ, వినయ్ నగర్, అస్మాన్‌గఢ్, యాకుత్‌పురా, బోగులకుంట, నారాయణగూడ, అడిక్‌మెట్ రిజర్వాయర్, శివం రిజర్వాయర్, చిలకలగూడ రిజర్వాయర్, అలీబాద్ రిజర్వాయర్, రియాసత్ నగర్ ట్యాంక్ పరిధిలోని ప్రాంతాలో డిసెంబర్ 27న ఉదయం 6 నుంచి 28న సాయంత్రం 6 గంటల వరకు నీటి సరఫరా నిలిచిపోనుంది.ఈ ఏరియాలతో పాటు దిల్‌సుఖ్ నగర్ లోని కొన్ని ప్రాంతాలు, హార్డ్‌వేర్ పార్క్, జల్పల్లి, తుక్కుగూడ, ఫ్యాబ్ సిటీ, మన్నెగూడ వంటి ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని అధికారులు ఆ ప్రాంతాల వారిని అప్రమత్తం చేశారు.



# మన్మోహన్ సింగ్ దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయం

❖ *వర్ధంతి సందర్బంగా నివాళులు అర్పించిన సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,నాయకులు*

**దశ ఎల్లారెడ్డిపేట :** భారత మాజీ ప్రధాని పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని ప్రఖ్యాత ఆర్థిక వేత్త స్వర్గీయ డాక్టర్ మన్మోహన్ సింగ్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి కేకే మహేందర్ రెడ్డి,ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం గౌస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, యెళ్ళ బాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపూర్ సర్పంచ్ దోమ్మాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, నాయకులు పూలమాలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ గొప్ప రాజనీతిజ్ఞుడిగా, నవ భారత శిల్పిగా దేశానికి అపార సేవలు అందించారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్థిక రంగంలో చేపట్టిన సంస్కరణలు దేశ ప్రగతికి బలమైన పునాది వేశాయని తెలిపారు. డా. మన్మోహన్ సింగ్ ఆలోచనలు, విధానాలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టినిది మన్మోహన్ సింగ్ అని ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాం రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, నాయకులు బండారి బాల్రెడ్డి,మెండే శ్రీనివాస్ యాదవ్, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, శనిగరం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

**గొర్రెలు మేకలకు ఉచిత నట్టలనివారణ మందులు పంపిణీ**



**దశ, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మధనతుర్తి గ్రామంలో గొర్రెలకు, మేకలకు, ఉచిత నట్టల నివారణ మందులు మొత్తం 1500 ల జీవాలకు తాగించారు, ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రాధ హాజరై ప్రారంభించారు, అనంతరం మాట్లాడుతూ జీవాల పట్ల జాగ్రత్తగా ఉండాలని,వాటికి అవసరమైన సమయంలో మందులు వేయాలని లేదంటే గొర్రెల కాపరులు,నష్టపోయే అవకాశాలుంటాయని సూచించారు, ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నాగముని,మాజీ సర్పంచ్ కొమ్ము అనిల్, బి ఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు మంద అశోక్, వెటర్నరీ ఆర్ఎంపీ పనికర గంగన్న, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

**నూతన సర్పంచ్ లను సన్మానించిన ఉద్యోగులు**



**దశ, నడిగూడెం :** రామపురం, నడిగూడెం గ్రామాల నూతనంగా సర్పంచ్ లుగాపదవి బాధ్యతలు స్వీకరించిన బూత్కూరి వెంకటరెడ్డి, దున్నా శ్రీనివాస్ లను రామాపురం గ్రామానికి చెందిన ఉద్యోగులు బుధవారం నడిగూడెం మండల కేంద్రంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ఉద్యోగులు భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు చేవుల బిక్షం, కత్తి వెంకటేశ్వర్లు, పప్పుల గోవర్ధన్, మందుల గురవయ్య, కావల్ల గోపయ్య,చెవుల రాంబాబు, మాతంగి సురేష్, నూకపంగు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

**తెలంగాణ రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలకు సీనియర్ పురుషుల ఎంపిక**

- *సూర్యాపేట జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు రామసాని రమేష్, మేనేజర్ పటేల్ నరసింహారెడ్డి*



**దశ, సూర్యాపేట:** తెలంగాణ రాష్ట్ర స్థాయి మోడల్ కబడ్డీ పోటీలకు సూర్యాపేట జిల్లా నుండి సీనియర్ పురుషుల విభాగానికి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు రోజులుగా ఆటల పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లాస్థాయి జట్టును ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులకు క్రీడా డ్రస్సులు ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లయన్ డాక్టర్ పటేల్ నరసింహారెడ్డి కుమార్తె పటేల్ దీపిక జ్ఞాపకార్థం క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా పటేల్ నరసింహారెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక బలానికి తోడ్పాటు ఇస్తాయని క్రీడా కారులను ప్రోత్సాహిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచి సూర్యాపేట జిల్లాకు మంచి గౌరవం పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు ఈ విధంగా ఎంపికైన సూర్యాపేట జిల్లా జట్టు ఈనెల 26 27 28 తేదీలలో ఖమ్మం జిల్లా కామేపల్లిలో హాజరుకానున్నారు. క్రీడాకారుల వెంట సూర్యాపేట జిల్లా కబడ్డీ సంఘం అధ్యక్షులు రామసాని రమేష్ నాయుడు, మేనేజర్ గా పటేల్ నరసింహారెడ్డి క్రీడలకు బయలుదేరనున్నారు.

**ఇందిరమ్మ ఇల్లు శంకుస్థాపన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి వెంకటేశ్వర్లు**



**దశ, కోదాడ:** కోదాడ మండలం, గుడిబండ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ళు వహేద భర్త హుస్సేన్ స్లాబ్ శంకుస్థాపన లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు తూమాటి నాగిరెడ్డి గారు PACS చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి , పులి వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ పులి శ్రీను ,3 వ వార్డ్ మెంబర్ రమాదేవి ఖాజా మేస్త్రి , బాహుద్దీన్ సలీం , పరిమి శ్రీను శబ్బీర్ , నయీమ్, సొందు డ్రైవర్ జానీ తదితరులు పాల్గొని ఇట్టి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మరియు కోదాడ శాసనసభ్యురాలు పద్మావతి రెడ్డి . ఎల్లపుడు పేద ప్రజలకు అండగా ఉంటుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి వెంకటేశ్వర్లు తెలిపారు ఇట్టి కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు..తొక్కిసలాటలు..

- *30 మంది మృతి*
- *2025లో భారత్ వరుస విషాదాలతో సతమతం*





**దశ, హైదరాబాద్:** కన్నీళ్లు.. ఆర్తనాదాలు.. అంతులేని శోకాలు.. 2025లో భారత్ వరుస విషాదాలతో సతమతమైంది. పవిత్రమైన పుణ్యక్షేత్రాల నుండి ఆనందాన్ని నింపాల్సిన క్రీడా మైదానాల వరకు ఎక్కడ చూసినా విషాద చాయలే కనిపించాయి. ముఖ్యంగా తొక్కిసలాటలు, విమాన ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు వందలాది కుటుంబాల్లో చీకటిని నింపాయి. కేవలం ప్రకృతి ప్రకోపమే కాదు, మానవ తప్పిదాలు, భద్రతా లోపాలు వందలాది మందిని బలితీసుకున్నాయి.

**2025లో దేశంలో చోటుచేసుకున్న గుండెతరుక్కుపోయే విషాద ఘటనలపై పుణ్యక్షేత్రాల్లో తొక్కిసలాటలు:** ఈ ఏడాది ఆరంభంలోనే ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పెను విషాదం చోటుచేసుకుంది. జనవరి 29న అమృత స్నానం కోసం వచ్చిన భక్తుల రద్దీని నియంత్రించడంలో యంత్రాంగం విఫలమవడంతో జరిగిన తొక్కిసలాటలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే ఆగస్టులో వైష్ణో దేవీ ఆలయం వద్ద కురిసిన భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి 34 మంది యాత్రికులు మరణించడం భక్తులను కలచివేసింది.

**గగనతలంలో ఘోరప్రమాదం:** జూన్ 12న అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం దేశ చరిత్రలోనే అతిపెద్ద విమాన ప్రమాదాలలో ఒకటిగా నిలిచింది. లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై కూలిపోయింది. ఈ ఘటనలో విమానంలోని ప్రయాణికులతో పాటు హాస్టల్‌లో ఉన్నవారు కలిపి మొత్తం 270 మందికి పైగా మరణించారు. 242 మంది ప్రయాణికుల్లో కేవలం ఒకేఒక్కరు ప్రాణాలతో బయటపడడం గమనార్హం.

**ఆర్సీబీ సంబరాల్లో తొక్కిసలాట:** దాదాపు 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్ గెలిచిన ఆనందంలో ఉన్న ఆర్సీబీ అభిమానులకు జూన్ 4 చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన విజయోత్సవ ర్యాలీలో భారీగా తరలివచ్చిన జనసందోహం కారణంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు విడిచారు. క్రీడా చరిత్రలో ఇదొక అత్యంత దురదృష్టకరమైన రోజుగా మిగిలిపోయింది.

**ప్రకృతి ప్రకోపం:** ఆగస్టు 5న ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో సంభవించిన క్లౌడ్ బరస్ట్ వల్ల కొండచరియలు విరిగిపడి 70 మంది మరణించగా, వేలాది మంది నిరాశ్రయులయ్యారు. జూలై 9న గుజరాత్‌లోని వడోదరలో గంభీర వంతెన కూలిపోవడంతో 22 మంది జలసమాధి అయ్యారు. సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు సట్లెజ్, బియాస్ నదులు ఉప్పొంగి పంజాబ్‌ను ముంచెత్తాయి. ఈ వరదల్లో 30 మంది చనిపోవడమే కాకుండా 1.48 లక్షల హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది.

**విజయ్ ర్యాలీలో తొక్కిసలాట:** సెప్టెంబరు 27న తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ అధినేత, సూపర్ స్టార్ విజయ్ నిర్వహించిన బహిరంగ సభ మారణహోమంగా మారింది. అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో జరిగిన తొక్కిసలాటలో 41 మంది చనిపోవడం రాజకీయ వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేసింది.సెప్టెంబర్ 14న రాజస్థాన్‌లో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు దగ్ధమైంది. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్ వైపు వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 20 మంది సజీవదహనం అయ్యారు. ప్రమాద సమయంలో బస్సులో 57 మంది ప్రయాణికులు ఉన్నారు.

**హైదరాబాద్ కు ఒక సముచిత స్థానం తీసుకువచ్చేదుకు సీఎం కృషి అమోఘం**

- *సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి*



**దశ, ఎల్లారెడ్డిపేట:** హైదరాబాద్ కు ఒక సముచిత స్థానం తీసుకువచ్చేదుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి అమోఘమని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున గెలుపొందిన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులను, కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన శనిగరం బాలరాజు, అక్క పెల్లికి చెందిన పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, నారాయణపూర్ ఉపసర్పంచ్ మోతే మధుసూదన్ రెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అనేక దేశాల నుంచి పెట్టుబడుల కోసం మనమందరం గతంలో బిచ్చమెత్తుకునే వారమని వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ప్రపంచమే మన వైపు చూసే మాదిరిగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రాతినిధ్యం వహిస్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంటు ఎన్నికల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జీరో ఫలితాలు సాధించిన నువ్వు ఇప్పటికైనా పిట్ట దొర మాటలు కట్టిపెట్టాలని ఆయన అన్నారు.చెప్పేటోనికి నీకు ఇజ్జత్ లేకున్న కనీసం వినిటోని కన్నా మాకు ఇజ్జత్ ఉండాలని కేటీఆర్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, యెళ్ళ బాల్రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దోమ్మాటి నరసయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాడి రాంరెడ్డి, బండారి బాల్రెడ్డి, గజ్జెల రాజు, రాజి రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మూతబడ్డ మరుగుదొడ్ల సముదాయం!**

- *ఫర్నిచర్ కు దుమ్ము చుట్టూ అపరిశుభ్రం*
- *ఉపయోగంలోకి తేవాలని ప్రజల విజ్ఞప్తి*



**దశ, భద్రాద్రి కొత్తగూడెం:** నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పాల్వంచ వారి సహకారంతో కొత్తగూడెం బస్టాండ్ సమీపంలో గతంలో ప్రజల సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేసిన సామూహిక మరుగుదొడ్ల సముదాయం మూతపడింది. ఆర్టీసీ యాజమాన్యం విజ్ఞప్తి మేరకు సామాజిక సేవలందిస్తున్న పాల్వంచ నవ లిమిటెడ్ ఆధ్వర్యంలో మరుగుదొడ్ల సముదాయం ఏర్పాటు చేయగా కొన్ని సంవత్సరాలపాటు ఉపయోగంలోకి ఉన్నప్పటికీ ఇటీవల మరుగుదొడ్లు సముదాయం మూతపడే రోజులు గడుస్తున్నప్పటికీ పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మరుగుదొడ్లు మూతపడి ఉండడం వల్ల ఉన్న ఫర్నిచర్కు దుమ్ము దూళి పట్టి పనికిరాకుండా పోయే పరిస్థితి కనబడుతుంది. అంతేకాకుండా పరిసర ప్రాంతాల సైతం అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. నవ లిమిటెడ్ వారి సహకారంతో కొంత నిధులు ఖర్చుపెట్టి మరుగుదొడ్లు నిర్మిస్తే మూత వేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మూతపడిన మరుగుదొడ్ల సముదాయాన్ని వినియోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



**దోపిడీరహిత సమాజ నిర్మాణమే సీపీఐ లక్ష్యం**

- *ఘనంగా సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు*
- *విఎస్. బోస్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు*

**దశ ఓయూ:** భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర, అమూల్యమైన త్యాగాలు, వర్ణనాతీతమైన సమరశీల పోరాటాలు ఉద్యమాలతో నిండిన మహోన్నతమైన చరిత్ర సీపీఐ అది అని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ పిలుపునిచ్చారు.సీపీఐ 101వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీపీఐ మల్లాపూర్ డివిజన్ సమితి ఆధ్వర్యంలో మల్లాపూర్ ఎలిఫెంటా సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఎర్రజెండాను సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి ఎగురవేశారు. అనంతరం మహిళ కార్యకర్తలు కేక్ ను కట్ చేసి నినాదాలు చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా *సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్. బోస్ మాట్లాడుతూ వందేళ్ల ఘనమైన చరిత్రతో శత వార్షికోత్సవాలను సీపీఐ సముపార్జన చేసిందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర నేటి, భావితరాలకు లెనినిజం,మార్క్సిజం సిద్ధాంతం అధ్యయనం ఆచరణ, వీరోచిత పోరాటాలు ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమాలు అపారమైన త్యాగాలు అనుభవాలు, ప్రజల ఆశాకిరణంగా ఎదుగుదల సంక్షోభాల ఆటుపోట్లు విజయాలు పరాజయాలు, దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉత్తేజాన్ని నింపడం డీలాపడడం, పెరగడం తగ్గడం, ఉద్యమం ఎత్తుపల్లాలు, కమ్యూనిస్టు నైతికతను బోధించే వర్గపోరాటల చరిత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఉప్పల్ మండల కార్యదర్శి టి. సత్య ప్రసాద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, లక్ష్మీ నారాయణ, నర్సింహా రావు, భిక్షపతి, కృపాకర్, నర్సింగరావు, ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ నేతలు గిరిబాబు, స్వప్న, నర్మద, మహేష్,అజీమ్ పాషా, సమీర్, భరత్, క్రిష్, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

**న్యాయం జరిగేంతవరకు రాజేష్ కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుంది**

- *రాజేష్ మృతిపై సమగ్ర విచారణకు ఆదేశం: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య*



**దశ, కోదాడ:** పోలీసుల కస్టడీలో మృతి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ కుటుంబాన్ని గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించారు. రాజేష్ మృతికి దారితీసిన పరిస్థితులను ఆయన తల్లి లలితమ్మను అడిగి తెలుసుకున్నారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆమెను ఓదార్చుతూ, న్యాయం జరిగే వరకు కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ ఘటనపై వారం రోజుల్లోగా సమగ్ర విచారణ జరిపి నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆదేశించినట్లు తెలిపారు.

బాధ్యులైన పోలీసు అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే సీఐని సస్పెండ్ చేశారని, మిగిలిన వారిపై కూడా విచారణ జరిపిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రూ. 4,12,000 చెక్కును బాధిత కుటుంబానికి నేడు అందజేయడం జరిగిందని మిగిలిన మొత్తాన్ని త్వరలోనే అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నివసించేందుకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 70 సంవత్సరాల తర్వాత కూడా ఎస్సీ ఎస్టీ లపై దాడులు జరగడం అమానుషం అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు రాజేష్ మృతికి కారణమైన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రాన్ని అందించారు.

ఈ పర్యటనలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ జిల్లా సంక్షేమ అధికారి దయానందరాణి, డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, వడ్డేపల్లి కోటేష్, కర్ల సుందర్ బాబు, గంధం పాండు, చీమ శ్రీనివాసరావు, గుండెపంగు రమేష్, ఏపూరి సత్యరాజు, బచ్చలకూరి ప్రసాద్, చింతిరాల బాలచంద్రుడు, కుడుముల శ్రీను, మల్లెపంగు సూరి, గుడిపాటి కనకయ్య సిద్దెల శ్రీను, పాతకోట్ల నాగరాజు, కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, సోమపంగు అశోక్, మరియు ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

**సేవతత్వంతోనే ప్రజల్లో గుర్తింపు**



**దశ, దౌల్తాబాద్ :** నిస్వార్ధమైన సేవా తత్వంతోనే ప్రజల్లో సరైన గుర్తింపు లభిస్తుందని మెదక్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె హుస్సేన్ పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా దౌల్తాబాద్ మండలంలోని శౌరీపూర్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన దౌల్తాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ మద్దెల స్వామి,తిర్మలాపూర్ సర్పంచ్ బండారు లాలు, దౌలపూర్ సర్పంచ్ కృష్ణ, గాజులపల్లి ఉప సర్పంచ్ ప్రేమ్ లను ఆత్మీయ బలగం మిత్రులతో కలిసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజకీయాలలో డబ్బే ప్రధానవనరుగా మారిన తరుణంలో, సేవా గుణంతో ప్రజా ప్రతినిధులుగా గెలవడానికి సరైన మార్గం లభిస్తుందని పేర్కొన్నారు. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో నిలపడానికి కృషి చేయాలని కోరారు. కొత్త ఆలోచనలతో, విలక్షలమైన పాలన అందించినప్పుడు సమాజంలో సరైన గుర్తింపు దానికి అదే వస్తుందని అన్నారు. పదవులను రాజకీయాలతో సంబంధం లేకుండా సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగాలని కోరారు. మానవ సంబంధాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినప్పుడు సమాజం శాంతియుతంగా ఉండడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ బలగం వ్యవస్థాపకులు చెన్న రాజు, సభ్యులు తిరుపతి రెడ్డి, శ్యాగ బాబు, అనిల్ రెడ్డి, రఘుపతి, శౌరీపూర్ యూత్ సభ్యులు బాలస్వామి, బీమరాజు, కుమార్, లక్ష్మణ్, నర్సింగ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జ్వాల
# దశ
నిజం.. నిర్భయంగా..

04
శనివారం
27-12-2025
WWW.DASHANEWS.COM




## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో ప్రభుత్వ విప్

**దశ, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పట్టణం యాదగిరిపల్లి పోచమ్మవాడకు చెందిన రహీం - రజియా దంపతుల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్న తమ కుటుంబానికి, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నిర్మాణం చేసుకోవడం తమ జీవితంలో మరిచిపోలేని ఆనంద క్షణమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షంలో నిలబడి నిజమైన ప్రజా పాలన అమలు చేస్తోందని పేర్కొన్నారు.ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతు నిరుపేద కుటుంబాలకు గృహ భద్రత కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆలేరు నియోజకవర్గంలో ఇల్లు లేని అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు మేకపోతు, పట్టువస్త్రాలను అందజేశారు.



## యాదగిరిశుని దర్శనానికి
# పెరిగిన భక్తుల రద్ది


**మొదటి పేజీ తరువాయి**
నుంచి భారీగా కానుకల రూపంలో ఆదాయం సమకూరినట్లు టెంపుల్ అధికారులు తెలిపారు.

**స్వామివారి ఒక్కరోజు ఆదాయం 35 లక్షలు..**
శ్రీ స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఆండాళ్ అమ్మ వారికి ఊంజలి సేవోత్సవం పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. అమ్మవారికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. అమ్మవారిని ప్రధాన ఆలయ అద్దాల మండపంలో అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు..
# సంక్షేమ పథకాలు కట్

**మొదటి పేజీ తరువాయి**
పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా మారిన విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో బయటపడింది. అర్హత లేని వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.ఇదే క్రమంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని రేవంత్ సర్కార్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన నివేదిక ప్రకారం.. దాదాపు 37 వేల మందికి పైగా ఉద్యోగులు వివిధ పథకాల్లో లబ్ధి పొందుతున్నట్టు బయటపడింది. వీరిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ జాబితాలో చిరుద్యోగులే కాదు.. ఉన్నత స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తక్షణమే నిలిపివేయాలని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హులని తేల్చిచెప్పారు.పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు(47), ఎస్జీటీ అండ్ టీజీటీలు (71), పబ్లిక్ హెల్త్ మేనేజర్లు, లెక్చరర్లు, చివరకు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు(5), జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు కూడా జాబితాలో ఉండడం గమనార్హం. వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఉద్యోగులందరి ఆధార్ డేటా తీసుకున్న ప్రభుత్వం.. వాటిని ప్రభుత్వ పథకాలతో సరిపోల్చింది. దీంతో ఈ లెక్కలు బయటపడ్డాయి. ఇంకొన్ని స్కీములలో కూడా ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని సెక్రటేరియెట్ వర్గాలు చెప్తున్నాయి. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పథకంలోనే అత్యధికంగా ఉద్యోగులు లబ్ధి పొందుతున్నారు. అధికారుల నివేదిక ప్రకారం.. ఈ ఒక్క పథకంలోనే ఏకంగా 15,704 మంది ఉద్యోగుల వివరాలు లబ్ధిదారుల జాబితాతో సరిపోలాయి. వీరిలో అత్యధికంగా 8,273 మంది గౌరవ వేతనం తీసుకుంటున్న చిరుద్యోగులు ఉండగా, 3,202 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, 2,939 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. విచిత్రమేమిటంటే.. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి జీతాలు తీసుకునే స్టేట్ స్కేల్ రెగ్యులర్ ఉద్యోగులు 478 మంది, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు 338 మంది కూడా ఈ పథకం కింద డబ్బులు తీసుకుంటున్నట్టు తేలింది. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, జూనియర్ లెక్చరర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల వంటి అనేక రకాల ఉద్యోగులు ఉన్నారు.గ్రామాల్లో పనులు దొరక్క ఇబ్బంది పడే కూలీల కోసం ఉద్దేశించిన ఉపాధి హామీ పథకంలోనూ 11,210 మంది ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధి పొందుతున్నట్టు గుర్తించారు. ఇందులో సింహభాగం 7,077 మంది గౌరవ వేతనం తీసుకునే సిబ్బంది ఉన్నారు. అలాగే 2,214 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 1,124 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉపాధి హామీ డబ్బులు పొందుతున్నారు. ఆశ్చర్యకరంగా.. 351 మంది రెగ్యులర్ ఉద్యోగులు కూడా ఉపాధి హామీ కూలీ డబ్బులు తీసుకున్నవారి జాబితాలో ఉండటం విస్మయానికి గురిచేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలోనూ ఉద్యోగులు భారీగానే లబ్ధి పొందారు. మొత్తం 9,135 మంది ఉద్యోగులు ఇండ్లు పొందినట్టు లేదా మంజూరు చేయించుకున్నట్టు డేటాలో తేలింది. వీరిలో 5,177 మంది హానరోరియం సిబ్బంది కాగా, 2,256 మంది కాంట్రాక్ట్, 1,371 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఇక 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద 1,444 మంది ఉద్యోగులు లబ్ధి పొందుతుండగా, వారిలోనూ హానరోరియం (954), కాంట్రాక్ట్(328) సిబ్బందే అధికంగా ఉన్నారు. డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. ఒకవేళ సర్కారు కఠిన నిర్ణయం తీసుకుంటే మాత్రం.. దాదాపు 37 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలన్నీ నిలిచిపోనున్నాయి

## బుద్ధ వనములో ప్రముఖుల సందడి



**మొదటి పేజీ తరువాయి**
పవన్ కుమార్లు కుటుంబ సమేతంగా సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ చారిత్రక వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం కండువాలతో,బ్రోచర్లతో సత్కరించారు. అనంతరం వీరు మహాస్తూపంలోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించారు.సమావేశం మందిరంలోని బుద్ధవనం కు సంబంధించిన లఘు చిత్రాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుద్ధవనం సందర్శన మధురానుభూతిని కలిగించిందని అభిప్రాయపడ్డారు.




## హైదరాబాద్ కు ఒక సముచిత స్థానం
## తీసుకువచ్చేదుకు సీఎం కృషి అమోఘం

**సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి.**

**దశ ఎల్లారెడ్డిపేట:** హైదరాబాద్ కు ఒక సముచిత స్థానం తీసుకువచ్చేదుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి అమోఘమని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డు సభ్యులను, కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన శనిగరం బాలరాజు, అక్క పెల్లికి చెందిన పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, నారాయణపూర్ ఉపసర్పంచ్ మోతే మధుసూదన్ రెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అనేక దేశాల నుంచి పెట్టుబడుల కోసం మనమందరం గతంలో బిచ్చమెత్తుకునే వారమని వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ప్రపంచమే మన వైపు చూసే మాదిరిగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ప్రాతినిధ్యం వహిస్తూ గత అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంటు ఎన్నికల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జీరో ఫలితాలు సాధించిన నువ్వు ఇప్పటికైనా పిట్ట దొర మాటలు కట్టిపెట్టాలని ఆయన అన్నారు.చెప్పేటోనికి నీకు ఇజ్జత్ లేకున్న కనీసం వినిటోని కన్నా మాకు ఇజ్జత్ ఉండాలని కేటీఆర్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట ముస్తాబాద్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, యెళ్ళ బాల్రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నారాయణపురం సర్పంచ్ దోమ్మాటి నరసయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాడి రాంరెడ్డి, బండారి బాల్రెడ్డి, గజ్జెల రాజు, రాజి రెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెలలోనే ఎంట్రన్స్ షెడ్యూల్స్

**మొదటి పేజీ తరువాయి**
ఇంకా సెట్స్ పరీక్షల తేదీలను విడుదల చేయకపోవడంతో ఎప్పుడెప్పుడాని ఎదురు చూస్తున్నారు. డిసెంబరు 27న ప్రభుత్వం ఆమోదం తెలిపితే అదే రోజు ఉన్నత విద్యామండలి పరీక్షల తేదీలను వెల్లడించే అవకాశం ఉంది. మొత్తంగా డిసెంబర్ 29, 30 తేదీల్లో సెట్స్ షెడ్యూల్‌ను వెల్లడించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు ఏపీ ఈఏపీసెట్ పరీక్ష మే 12 నుంచి ప్రారంభం కానున్నాయి. తెలంగాణ ఈఏపీసెట్ ఏప్రిల్ చివరి వారంలో ప్రారంభమై, మే మొదటి వారంలో ముగించే



అవకాశం ఉన్నట్లు అధికారిక సమాచారం. గతేడాది ఏప్రిల్ 29 నుంచి ఈఏపీసెట్ అగ్రికల్చర్‌ఫార్మా పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే.

## భార్యపై పెట్రోలు పోసి నిప్పు..

**మొదటి పేజీ తరువాయి**
భార్యపై అనుమానం పెంచుకున్న వెంకటేష్, ఆమెను నిరంతరం వేధింపులకు గురిచేస్తూ గొడవ పడేవాడు. భర్త వేధింపులు భరించలేక త్రివేణి కొన్ని రోజుల క్రితం తన పుట్టింటికి వెళ్లిపోయింది.అయితే, ఇకపై మారుతాను, నిన్ను బాగా చూసుకుంటాను అని భార్య త్రివేణిని నమ్మించాడు వెంటకేష్. భార్యను ఒప్పించి తిరిగి హైదరాబాద్‌కు తీసుకువచ్చాడు. కానీ, వచ్చిన కొద్దిరోజులకే మళ్లీ గొడవలు మొదలయ్యాయి. ఈ క్రమంలోనే తాజాగా ఇంట్లో పిల్లల ముందే త్రివేణిపై దాడి చేసిన వెంకటేష్, ఆమెపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. తల్లిని కాపాడుకోవడానికి వచ్చిన కూతురిని కూడా కనికరం లేకుండా మంటల్లోకి తోసేసి అక్కడి నుండి పరారయ్యాడు.

**కుమార్తెను కాపాడిన స్థానికులు**
బాధితుల అరుపులు విన్న స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు. దురదృష్టవశాత్తు అప్పటికే త్రివేణి మృతి చెందగా, కూతురు స్వల్ప గాయాలతో ప్రాణాపాయం నుండి బయటపడింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న నల్లకుంట పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. హత్య జరిగిన 12 గంటల వ్యవధిలోనే పరారీలో ఉన్న నిందితుడు వెంకటేష్‌ను పోలీసులు పట్టుకుని అరెస్ట్ చేశారు.

## గాలిపటం మాంజా తగిలి గాయాలు

**మొదటి పేజీ తరువాయి**
దీంతో మెడపై తీవ్రగాయం కావడంతో స్థానికులు హుటాహుటిన బాధితుడిని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మెడ చుట్టూ 19 కుట్లు వేశారు. సంక్రాంతి నేపథ్యంలో కీసరలో దొంగచాటుగా నిషేధిత మాంజా విక్రయాలు జరుపుతున్నారని, పోలీసులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఓమ్నీ వ్యాన్‌లో మంటలు.

**మొదటి పేజీ తరువాయి**
కిందకు దిగి పరుగులు తీసారు. ఓమ్ని వ్యాన్ హ్యాండ్ బ్రేక్ వేయకపోవడంతో ఓమ్ని వ్యాన్ పక్కనే ఉన్న పెట్రోల్ బంకులోకి దూసుకెళ్లింది. మంటలతో దూసుకెళ్లిన ఓమ్ని వ్యాన్ చూసి అప్రమత్తమైన పెట్రోల్ బంక్ సిబ్బంది అగ్నిమాపక పరికరాలతో మంటలు ఆర్పి వేసారు. ఘటనలో బంకు సిబ్బంది, వాహనదారులు, స్థానికులు ఒక్కసారిగ భయభ్రాంతులకు గురై పరుగులు పెట్టారు..



*నోవా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో శుక్రవారం అబ్దుల్లాపూర్ మెట్ JN-NURM కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజిషన్, శిశు వైద్యులు (పెడియాట్రిషన్), గైనకాలజిస్టు, జనరల్ సర్జన్, ఆర్థోపెడియషన్ , డెంటల్ సర్జన్ వంటి వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందుగుల విజయ శ్రీశైలం గౌడ్ , ఉప సర్పంచ్ అంతటి సుష్మ, వార్డు సభ్యులు మొగుళ్ళ జీవన్ కుమార్ రెడ్డి, గడమిది దశరత్ గౌడ్, మచ్చగొని.మహేందర్, బుర్ర. శ్రీను గౌడ్, బండి.సునీత, యాదయ్య , కాలనీ వాసులు పాల్గొన్నారు. -(దశ, అబ్దుల్లాపూర్ మెట్)*

## అవినీతిలో అగ్రస్థానం
# రెవెన్యూ, ఇరిగేషన్ లదే..

**మొదటి పేజీ తరువాయి**
అధికారులు కస్టడీలోకి తీసుకున్నారు. పట్టుబడిన కేసులలో అధిక శాతం లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయినవే. 2024లో మొత్తం 152 కేసులు నమోదు కాగా.. ఈ ఏడాది ఆ సంఖ్య ఇప్పటికే 220 దాటిపోయింది. అంటే దాదాపు 100 కేసులు అదనంగా నమోదయ్యాయి.ఈ ఏడాది దాడులలో కొన్ని శాఖలకు చెందిన అధికారులు అక్రమ సంపాదనలో రికార్డులు సృష్టించారు. నీటి పారుదల శాఖ, రెవెన్యూ విభాగాల్లో అత్యధికంగా లంచం కేసులు వెలుగుచూశాయి. భూముల వ్యవహారాలు, ప్రాజెక్టుల బిల్లుల క్లియరెన్స్ కోసం సామాన్యులను వేధించిన అధికారులు ఏసీబీ వలలో చిక్కారు. ఇటీవల రవాణా




శాఖలో జరిగిన సోదాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఒకే అధికారి వద్ద వందల కోట్ల అక్రమాస్తులు బయటపడటం అధికారులనే విస్మయానికి గురిచేసింది. కేవలం లంచం మాత్రమే కాకుండా.. అక్రమంగా కోట్లు కూడబెట్టిన 17 మంది పైగా ఉన్నతాధికారులపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు నమోదయ్యాయి. వీరి నుండి కేజీల కొద్దీ బంగారం, భారీగా నగదు, స్థిర ఆస్తులను ఏసీబీ సీజ్ చేసింది. అవినీతి రహిత తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వం ఏసీబీకి పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. ఫిర్యాదులను స్వీకరించడానికి వాట్సాప్,టోల్ ఫ్రీ నంబర్లను అధికారులు అందుబాటులోకి తెచ్చారు. దీనివల్ల బాధితులు భయం లేకుండా ముందుకు వస్తున్నారు. లంచగొండి అధికారులను అరెస్ట్ చేయడమే కాకుండా.. వారిని సర్వీసు నుండి తొలగించేలా.. వారి ఆస్తులను జప్తు చేసేలా చట్టపరమైన చర్యలను వేగవంతం చేశారు. ఏదైనా ప్రభుత్వ పని కోసం అధికారులు డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీని సంప్రదించాలని అధికారులు సూచిస్తున్నారు. లంచం ఇవ్వడం కూడా నేరమేనని.. అందుకే వ్యవస్థను ప్రక్షాళన చేయడంలో ప్రజలు సహకరించాలని కోరుతున్నారు. ఏసీబీ చేపట్టిన ఈ మెరుపు దాడులతో ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లోని అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.


Printed and Published by B. Kalpana on behalf of Kalpana Publications.
Printed & Published at Flat No. 101, Sri Heights Apartment, Shilpi Colony, Pasumamula Road, Pedda Amberpet, Rangareddy- 50105. Editor: B. KALPANA, RNI Reg No. TGTEL/25/A4195.